ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 04.09.2024 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బ్రూనైలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బ్రూనై సుల్తాన్ హాజి హసనల్ బోల్కియాతో చర్చలు జరిపారు. అనంతరం మోది సింగపూర్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు.
2. కేంద్ర ప్రభుత్వానికి, త్రిపుర జాతీయ విమోచన సంఘటన, అఖిల త్రిపుర టైగర్ ఫోర్స్ సంస్థల మధ్య ఈ రోజు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో పునరావాస పత్రంపై సంతకాలు జరుగుతాయి.
3. ప్రపంచవ్యాప్తంగా క్లిష్టమైన ఆర్థిక రాజకీయ పరిస్తితులు ఉన్నప్పటికీ మధ్యంతర కాలంలో భారత్ సానుకూలమైన పెరుగుదల ధోరణి కనబరుస్తోందని ప్రపంచ బ్యాంకు తన తాజా నివేదికలో తెలియచేసింది.
4. పారిస్ పారాలింపిక్స్ లో భారత క్రీడాకారులు ఇంతవరకు పారాలింపిక్స్ చరిత్రలోనే అత్యధికంగా ఇరవై పతకాలు గెలుచుకున్నారు.

**PM- BRUNEI SINGAPORE VISIT:** బ్రూనైలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బ్రూనై సుల్తాన్ హాజి హసనల్ బోల్కియాతో చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో అన్ని పార్శ్వాలపైన చర్చలు జరిపి సహకారానికి కొత్త రంగాలను గుర్తిస్తున్నారు. తమ చర్చలు ఫలవంతంగా విస్తృతంగా జరిగాయని, బ్రూనే సుల్తాన్ ని కలుసుకోవడం ఆనందకరంగా ఉందని మోది చెప్పారు. చర్చల అనంతరం అనేక అవగాహన పత్రాలపై సంతకాలు జరుగుతాయి. రక్షణ , వాణిజ్యం, పెట్టుబడి ఇంధనం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం , అంతరిక్ష పరిజ్ఞానం , ఆరోగ్యం , సామర్థ్యాల పెంపు , సంస్కృతి పౌర సంబంధాలు మొదలైన రంగాల్లో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదిరాయి. అంతరిక్ష కార్యక్రమంలో భారత్ కు బ్రూనే నుంచి గట్టి మద్దతు లభించింది. అంతరిక్ష రంగంలో మూడు అవగాహన పత్రాలపై సంతకాలు చే యనున్నారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారంలో రక్షణ కూడా ఒక ముఖ్యమైన అంశం . రక్షణ సంబంధ రంగాల్లో సహకారం కోసం ఒక సంయుక్త కార్యాచరణ బృందం ఏర్పాటు చేసేందుకు రెండు దేశాలు చర్యలు తీసుకుంటున్నాయి. భారత ప్రధానమంత్రి బ్రూనేలో ద్వైపాక్షక పర్యటన జరప డం ఇదే మొదటిసారి . రెండు

దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పా టై 40 సంవత్సరాలు గడిచిన సందర్భంగా మో దీ పర్యటన జరుగుతోంది. బ్రూనై 40 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోదీ భారత ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియచేశారు. తన పర్యటనలో రెండవ భాగంలో ఈరోజు ప్రధానమంత్రి సింగపూర్ వెళ్తారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్ ఆహ్వానంపైన జరుగుతున్న ఈ పర్యటనలో భార త్, సింగపూర్ వ్యూహాత్మక భాగస్వామ్యంలో ప్రగతిని సమీక్షించి ప్రాంతీయ భౌగోళిక అంశాలపై చర్చలు జరుపుతారు. **NSD**

**AMITH SHAH:** కేంద్ర ప్రభుత్వానికి, త్రిపుర జాతీయ విమోచన సంఘటన, అఖిల త్రిపుర టైగర్ ఫోర్స్ సంస్థల మధ్య ఈరోజు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో పునరావాస పత్రంపై సంతకాలు జరుగుతాయి. న్యూఢిల్లీలో జరిగే ఈ కార్యక్రమానికి త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా, హోంమంత్రిత్వ శాఖ, త్రిపుర ప్రభుత్వంలో ఉన్నతాధికారులు హాజరవుతారు. ఈశాన్య ప్రాంతంలో శాంతి సౌభాగ్యం తీసుకుని వచ్చేందుకు కేంద్రం ఇంతవరకు పన్నెండు సెటిల్మెంట్ పత్రాలపై సంతకాలు చేసింది. వాటిల్లో మూడు త్రిపురకి సంబంధించినవి. నరేంద్ర మోదీ ప్రభుత్వం హయాంలో ఈ ఒప్పందాలు కుదిరిన తర్వాత పది వేల మందికి పైగా తీవ్రవాదులు ఆయుధాలు విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. **NSD**

**PRESIDENT - MAHA VISIT:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో ఈరోజు విశ్వశాంతి బుద్ధ విహారను ప్రారంభిం చారు. గవర్నర్ సిపి రాధాకృష్ణన్ , ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే , కేంద్రమంత్రి రామదాస్ అథవలె, ఉపముఖ్యమంత్రులు దేవేంద్ర ప డ్నావీస్, అజిత్ పవార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. ముఖ్యమంత్రి మా ఝీ లడికి బహిన్ యోజన మొదలైన సంక్షేమ పథకాల లబ్ధిదారులను రాష్ట్రపతి కలుసుకుంటారు. **NSD**

**PACS CONSULTATION:** సహకార రంగం అభివృద్ధి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు సాధికారత కల్పించడం అనే అంశం పైన న్యూఢిల్లీలో నిన్న ఒక సదస్సు జరిగింది . ఈ సదస్సులో మాట్లాడుతూ సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ బూటాని... సహకార సే సమృద్ధి అనే నినాదానికి అనుగుణంగా మంత్రిత్వ శాఖ ఈ ఏడాది ఆఖరు లేదా వచ్చే ఏడాది జనవరి కల్లా దేశంలో అన్ని వ్యవసాయ పరపతి సంఘాల డిజిటీకరణ పూర్తి చేస్తుందని చెప్పారు . రెండు లక్షల కొత్త మల్టీపర్పస్ ప్రాథమిక పరపతి సంఘాలు సృష్టించడం ఒక లక్ష్యం అని , దేశంలో మరిన్ని ప్రాంతాలకు ఈ సొసైటీలను విస్తరిస్తామని ఆయన చెప్పారు . ప్రతి పంచాయతీలోనూ సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని మత్స్య , పాడి పరిశ్రమ సగహకార సంఘాలుగా రానున్న ఐదేళ్లలో రెండు లక్షల కొత్త సహకార సంఘాలు ఏర్పాటు

చేస్తామని ఆయన చెప్పారు. **NSD**

**WORLD BANK :** ప్రపంచవ్యాప్తంగా క్లిష్టమైన ఆర్థిక రాజకీయ పరిస్థితులు ఉన్నప్పటికీ మధ్యంతర కాలంలో భారత్ లో పెరుగుదల సానుకూల ధోరణి కనబరుస్తోందని ప్రపంచ బ్యాంకు తెలియ జేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 7 శాతానికి చేరుకుంటుందని ప్రపంచ బ్యాంకు తన తాజా నివేదికలో సూచించింది. 2025-26, 2026-27 సంవత్సరాల్లో కూడా వృద్ధి రేటు అధికంగానే కొనసాగుతోంది. రెవిన్యూ పెరుగుదల, ద్రవ్య పటిష్టతతో రుణం-స్థూల ఉత్పత్తి నిష్పత్తి 83.9 శాతం నుంచి 82 శాతానికి తగ్గనుంది. **NSD**

**UP – WOLVES :** ఉత్తరప్రదేశ్లో కొన్ని జిల్లాల్లో ప్రజలపై దాడి చేస్తున్న తోడేళ్లను హతమార్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిలిభిట్ జిల్లాలో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అటవీ పర్యావరణ మంత్రి అరుణ్ సక్సేనా అటవీ బృందాలు తోడేళ్లను పట్టుకోలేని పక్షంలో వాటిని చంపేందుకు ఉత్తర్వులు జారీచేస్తారని చెప్పారు. **NSD**

**AWARDS RETURN - WEST BENGAL:** పశ్చిమ బెంగాల్లో ఆ ర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం హత్య సంఘటన నేపథ్యంలో అనేకమంది ప్రముఖులు రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇచ్చిన అవార్డులను తిరిగి ఇస్తున్నట్లు ప్రకటిస్తున్నారు . సాహితీ రంగస్థల చలనచిత్ర రంగంలో అనేకమంది ప్రముఖులు ఇప్పటికే తమ పురస్కారాలను తిరిగి ఇచ్చారు . నటి సుదీప్త చక్రవర్తి, రంగస్థలం ప్రముఖుడు విప్లవ బందోపాధ్యాయ , నటుడు చంధన్ సేన్ తమ పురస్కారాలను తిరిగి ఇచ్చారు . సుదిప్త చక్రవర్తి , మమతా బెనర్జీ ప్రభుత్వం తనకు ఇచ్చిన ప్రత్యేక పురస్కారాన్ని తిరిగి ఇస్తున్నట్లు ప్రకటించారు. సాంస్కృతిక వ్యవహారాలు, సమాచార శాఖ కార్యదర్శి ఒక లేఖ రాస్తూ సుదీప్త, తాను కోల్ కత్తా అత్యాచారం బాధితురాలికి న్యాయం కోసం వీధుల్లో నిరసన ప్రదర్శన నిర్వహిస్తూనే ఉంటానని చెప్పారు. **NSD**

**SWITZERLAND-IRAQ:** ఇరాక్ రాజధాని బాగ్దాద్ లో 33 సంవత్సరాల విరామం తర్వాత స్విట్జర్లాండ్ తన రాయబార కార్యాలయాన్ని తిరిగి తెరిచింది. గల్ఫ్ యుద్ధం సమయంలో స్విట్జర్లాండ్ తన ఇరాక్ రాయబార కార్యాలయాన్ని మూసివేసింది. ఇరాక్, స్విట్జర్లాండ్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ రాయబార కార్యాలయాన్ని తిరిగి తెరిచారని

ఇరాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియచేసింది. వివిధ రంగాల్లో సహకారాన్ని పటిష్టం చేసుకోవాలని కూడా రెండు దేశాలు నిర్ణయించాయి. **NSD**

**UKRAINE:** ఉక్రెయిన్ లో ప్రభుత్వంలో శాఖల మార్పులు చేయవచ్చునని వార్తలు వస్తున్న నేపథ్యంలో , క్యాబినెట్ సభ్యులతో సహా కనీసం ఆరుగురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. వ్యూహాత్మక పరిశ్రమల మంత్రి , న్యాయశాఖ మంత్రి పర్యావరణ పరిరక్షణ శాఖ మంత్రి , ఇద్దరు ఉపప్రధానమంత్రులు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడికి అతి సన్నిహితులైన సీనియర్ అనుచరుల్లో ఒకరు కూడా అధ్యక్షుడి ఆదేశాల మేరకు రాజీనామా చేశారు. ఈవారం క్యాబినెట్లో భారీగా మార్పులు చేయనున్నట్లు అధికార సర్వెంట్ ఆఫ్ ది పీపుల్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు ప్రకటించిన నేపథ్యంలో ఈ రాజీనామాలు జరిగాయి. **NSD**

**PARALYMPICS:** పారిస్ పారా ఒలింపిక్స్ లో భారత క్రీడాకారులు నిన్న ఐదు పతకాలు గెలుచుకున్నారు. దీంతో వారు సాధించిన పతకాల సంఖ్య ఇంతవరకు పారాలింపిక్స్ చరిత్రలోనే అత్యధికంగా 20కి పెరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒలింపిక్ ఛాంపియన్లకు నిన్న ఫోన్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ముందు 2020 టోక్యో ఒలింపిక్స్ లో భారత క్రీడాకారులు 19 పతకాలు సాధించారు. నిన్న జరిగిన పోటీల్లో మహిళల 400 మీటర్ల రేసులో దీప్తి జీవన్ జి కాంస్య పతకం గెలుచుకోగా.. శరత్ కుమార్ వెండి పతకం గెలుచుకున్నారు. పురుషుల జావలిన్ త్రో పోటీలో భారత్ రెండు పతకాలు గెలుచుకుంది . ఈరోజు క్రీడల ఏడవ రోజున భారత క్రీడాకారులు అనేక క్రీడల్లో పోటీ పడనున్నారు. భారత్ సాధించిన 20 పతకాల్లో మూడు బంగారు, ఎనిమిది వెండి , 9 కాంస్య పతకాలు ఉన్నాయి. పురుషుల జావలిన్ త్రో పోటీలో వెండి పతకం గెలుచుకున్నందుకు అజిత్ సింగ్ కు, కాంస్య పతకం గెలుచుకున్న సుందర్ సింగ్ గుర్జర్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. **NSD**

**DAC-DEFENCE**: మనదేశంలో రక్షణ సన్నద్ధతను పెంచేందుకు ప్రభుత్వం 1,45,000 కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన రక్షణ కొనుగోళ్ళ సమితి సమావేశంలో ఈ ఆమోదాలు జరిగాయి. **NSD**

**REV DAY PM- BRUNEI SINGAPORE VISIT :** Prime Minister Narendra Modi today held talks with Brunei's Sultan Haji Hassanal Bolkiah at Bandar Seri Begawan. In a social media post, Mr Modi said, he is delighted to meet Sultan Haji Hassanal Bolkiah. He said, the talks were wide ranging and included ways to further cement bilateral ties between the two nations. Mr Modi said, India and

Brunei are going to further expand trade ties, commercial linkages and people-to-people exchanges. Infusing fresh impetus to India-Brunei ties and to the Act East Policy, both sides held productive discussions. Both leaders welcomed the elevation of bilateral ties to Enhanced Partnership. The two leaders took stock of bilateral relations including in areas of defence, trade and investment, energy, space technology, health and pharmaceuticals, capacity building, culture and people-to-people ties. They also exchanged views on regional and global issues of mutual interest.In his remarks, the Prime Minister said, Brunei being an important partner in India's Act East Policy and Indo-Pacific Vision is a guarantee of a bright future for both nations. Mr Modi expressed happiness that he has the opportunity to visit Brunei at the beginning of his third term and to discuss the future with the Sultan. He said, it is also a happy coincidence that this year India-Brunei are celebrating the 40th anniversary of the bilateral partnership. Mr Modi conveyed greetings to the Sultan and the people of Brunei on the 40th anniversary of Independence on behalf of 1.4 billion Indians. He said, India and Brunei have centuries-old cultural ties and the basis of the friendship is the great cultural tradition. The Prime Minister said, under the leadership of Sultan of Brunei, the relations have been growing stronger day by day. He said, the memories of the visit of Sultan of Brunei to India as the Chief Guest on the Republic Day in 2018 are still remembered with great pride by the people of India. Mr Modi reached Bandar Seri Begawan yesterday on the first leg of his two-nation tour to Brunei and Singapore. Upon arrival, Prime Minister was accorded a ceremonial welcome and received by Crown Prince and Senior Minister in the Prime Minister's Office of Brunei, Haji Al-Muhtadee Billah. This is the first-ever bilateral visit by an Indian Prime Minister to Brunei. The visit coincides with the 40th anniversary of the establishment of diplomatic ties between India and Brunei. Yesterday, Prime Minister Modi inaugurated the new Chancery of the High Commission of India, in Bandar Seri Begawan. He also visited the Omar Ali Saifuddien Mosque in Brunei. India shares a very warm and friendly relationship with Brunei. The bilateral engagements cover multiple areas such as Defence, Trade and Investment, Energy, Space technology, Health, Capacity Building, Culture and vibrant people to people exchanges. India has received valuable support from Brunei in its space program, with three MoUs with Brunei in this area. Defence is another important pillar in the bilateral cooperation. Both nations are also working towards establishing a joint working group for cooperation in the area of defence. India has been importing hydrocarbons from Brunei. In the long run, New Delhi would like to have more predictable supplies with longer term contracts from Brunei, especially in the area of natural gas.Prime Minister Modi will head for Singapore later today for the second leg of his two nation visit at the invitation of his counterpart, Lawrence Wong. The leaders will review the progress of the India-Singapore Strategic Partnership and exchange views on regional and global issues of mutual interest. He will be visiting Singapore after nearly six years. India has robust defense cooperation with Singapore, and trade and investment flows have shown steady growth. Singapore is India's largest trade partner in ASEAN and a leading source of foreign direct investment.

**UKRAINE RESIGNATION :** In Ukraine, at least six officials, including members of the Cabinet, have stepped down from their positions ahead of an anticipated major government reshuffle. As per the media reports, those who handed in their resignations yesterday included Strategic Industries Minister Alexander Kamyshin, Justice Minister Denys Maliuska, Environmental Protection Minister Ruslan Strilets, Deputy Prime Ministers Olha Stefanishyna and Iryna Vereshchuk, and the head of Ukraine's Sate Property Fund Vitaliy Koval. One of the President's most senior aides, Rostyslav Shurma, was also dismissed as per a presidential decree.The changes come as the parliamentary leader of the ruling Servant of the People party said half of the Cabinet would be changed in a major government reshuffle this week.The switch-up comes as Ukraine continues to deal with the daily Russian bombardment of its cities, and is struggling to hold back Moscow's gains in the east while also ploughing resources into its incursion in Russia's Kursk region.

**PRESIDENT - MAHA VISIT:** President Droupadi Murmu will inaugurate the Vishwashanti Buddha Vihara at Udgir in Latur district of Maharashtra today. Governor CP Radhakrishnan, Chief Minister Eknath Shinde, Union Minister Ramdas Athawale, and Deputy Chief Ministers Devendra Fadnavis and Ajit Pawar will be present on the occasion. President will also meet the beneficiaries of the 'Shasan Aplya Dari' and 'Mukhyamantri Majhi Ladki Bahin Yojna' at the Udayagiri College grounds. President Murmu will also visit Takht Sachkhand Sri Huzur Sahib Gurdwara in Nanded. She is on a three-day visit to Maharashtra. President Droupadi Murmu has delegated powers to Delhi Lieutenant Governor Vinai Kumar Saxena to constitute and appoint members to any authority, board, commission and statutory body in the national capital. The Union Home Ministry has issued a notification in this regard.

**AMITH SHAH:** Memorandum of Settlement will be signed among central and Tripura governments, representatives of National Liberation Front of Tripura (NLFT) and All Tripura Tiger Force (ATTF) in New Delhi today in the presence of Union Home Minister Amit Shah. Chief Minister of Tripura Manik Saha and senior officials of Home Ministry and Tripura government will also be present during the signing of the Memorandum of Settlement. Centre has signed 12 important agreements to bring peace and prosperity in the Northeast. Of them, the three agreements are related to Tripura. Around ten thousand people have given up arms and joined mainstream due to signing of several agreements by Narendra Modi government.

**WORLD BANK :**The World Bank has said that India's medium-term outlook is expected to remain positive amid challenging external conditions. According to the World Bank's latest report, the growth is forecast to reach 7 percent in the Financial year 2024-25. It will also remain strong in 2025-26 and 2026-27. It added that with robust revenue growth and further fiscal consolidation, the debt-to-GDP ratio is projected to decline from 83.9 percent in Financial Year 2023-24 to 82 percent by 2026-27. The current account deficit is expected to remain at around 1 to 1.6 percent of GDP up to Financial Year 2026-27.

**SWITZERLAND-IRAQ:** Switzerland reopened its embassy in Baghdad, Iraq, after 33 years of closure following the Gulf War. In a statement, Iraqi Foreign Ministry said that the reopening of the Swiss embassy came within the framework of strengthening bilateral relations between Iraq and Switzerland and reflects the desire of the two countries to consolidate cooperation in various fields.In 1991, Switzerland closed its embassy in Iraq as a result of the Gulf War, which led the ouster of Saddam Hussein's forces from Kuwait.

**PARALYMPICS-PREZ/VP:** President Droupadi Murmu and Vice President Jagdeep Dhankar have congratulated Ajeet Singh and Sundar Singh Gurjar for winning silver and bronze medals, respectively, in men's javelin throw event at Paris Paralympics. In a social media post, President Murmu said that their achievement, after Sumit Antil's gold medal in these Games, add lustre to India's performance in javelin events. Mr. Dhankar extended his wishes for many more laurels in the future, noting that they demonstrated the utmost grit and determination in achieving this victory. The President and Vice President also conveyed their congratulations to Sharad Kumar and Mariyappan Thangavelu for winning silver and bronze medals, respectively, in the men's high jump event. President Murmu highlighted that this is Sharad's second and Mariyappan's third individual medal at different Paralympics. She added that their achievements are examples of sustained excellence.